## ఈస్ట్ ఇండియా కంపెనీ

## కాలం నాటి ఆర్థిక విధానం :

భారత్‌లో బ్రిటీష్‌వారు అనుసరించిన వ్యాపార విధానాలు కేవలం తమ ఆర్థిక స్థితిగతులను మెరుగు పరుచుటకు ఉద్దేశించినవి. కంపెనీ వారు ఎటువంటి ఆర్థిక వృద్ధి లేకుండా ఆర్థిక మార్పులు చేసారు.

1757 పూర్వం బ్రిటీష్ వారు భారతీయ వర్తకుల నుండి భారతదేశ వస్తువులను చౌకగా కొని ఐరోపాలో అధిక ధరలకు విక్రయించి లాభాలు గడించారు. దీనివల్ల, బ్రిటీష్, భారతీయ వర్తకులు లాభపడినారు. ప్లాసీ, బక్సార్ యుద్ధం తర్వాత కంపెనీ వారు 'ఆర్థిక' విధానాల్లో అనేక మార్పులు చేసిరి.



బ్రిటీష్ వారు తమ పరిశ్రమలకు కావాల్సిన ముడి సరుకులను చౌకగా కొని వాటిని సరుకులుగా మార్చి తిరిగి ఇండియాలోనే అధిక ధరలకు అమ్మడం జరిగింది. ప్రత్తి, చమురు, గింజలు, నీలిమందు, పొగాకు మొదలైనవి అపారంగా ఇంగ్లాండ్ తరలాయి.

ఉదా: భారత్ నుండి బ్రిటన్‌కు 43 లక్షల విలువ గల పౌండ్ల విలువ గల ప్రత్తి 18 లక్షల పౌండ్ల విలువల నీలి మందు, 7 లక్షల 70 వేల పౌండ్ల విలువ గల ముడి సిల్కు ఎగుమతయ్యాయి.

తమ అవసరాలకు అనుగుణంగా రహదారులు నిర్మించడం గాక రైల్వేలను అభివృద్ధి పరచడంలో శ్రద్ధ చూపారు. భారతీయ వస్తువులపై అనేక ఆంక్షలు విధించబడినాయి. ఎగుమతులపై అధిక సుంకాలు విధించడం వలన మన పరిశ్రమలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

ఉదా: భారతదేశ వస్త్రాల ఎగుమతులు 1814లో 12 మిలియన్ మీటర్లు ఉండగా 1835 నాటికి 3 లక్షల మీటర్లకు పడిపోయింది. అదే సమయంలో బ్రిటీష్ ఎగుమతుల 1814లో ఏడున్నర లక్షల మీటర్లు ఉండగా 1835లో 47 మిలియన్ల మీటర్లకు పెరిగింది. ఈ విధంగా బ్రిటీష్ వారి స్వేచ్ఛ వాణిజ్య విధానం యావత్ భారతదేశాన్ని కొల్లగొట్టాయి.

## కుటీర పరిశ్రమల క్షీణత :


బ్రిటీష్ ఈస్టు ఇండియా
కాలం కంటే ముందు
ప్రతి గ్రామంలోను
వందలాది కుటీర
పరిశ్రమలు
గలవు.
ఉదా: నేత, వడ్రంగం,
కుమ్మరం, కుంభరం,
తోలు పరిశ్రమ
మొదలైనవి.



# పారిశ్రామిక విప్లవం

18వ శతాబ్దం నాటికి ఇంగ్లాండ్‌లో పారిశ్రామిక విప్లవం ప్రారంభమై ఆంగ్ల పారిశ్రామిక వేత్తలు బట్టలను అతి చవకగా తయారు చేయగలరు. ఈ బట్టలను ఇండియాలో విక్రయిస్తే గాని పారిశ్రామికులకి లాభాలు రాని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ కారణం చేత ఇంగ్లాండ్ నుండి భారత్‌కు ఎక్కువగా బట్టలు ఎగుమతి చేశారు.

ప్రభుత్వ- రక్షణ లేకపోవడం వలన భారత్‌లోని కుటీర పరిశ్రమలు నాశనమయ్యాయి.




వ్యవసాయ రంగంలో స్తబ్ధత ఏర్పడింది. ఆహార పంటల స్థానంలో వాణిజ్య పంటలు పండించు విధానాన్ని తీసుకువచ్చారు. ప్రత్తి, చెరుకు, జనపనార, వేరుశనగ మొదలగు సరుకులను ఎగుమతి చేసే దేశంగా మార్చబడింది. వాణిజ్య పంటలను పండించడం వలన ఆహార ధాన్యాలకు కొరత ఏర్పడి రైతు పరిస్థితులు దిగజారడం

## భూమిశిస్తు పద్ధతులు :

ఈస్టు ఇండియా కంపెనీ వారు తమ ఆదాయాలను పెంచుకోవడానికి భూమి శిస్తు పద్ధతిలో అనేక మార్పులు,చేర్పులు చేసారు. అనాదిగా భూమి శిస్తు ద్వారానే ఎక్కువ ఆదాయం వస్తు ఉండేది

## భూమిశిస్తు పద్ధతులు :

ఆంగ్లేయులు భారత్‌లో తమ పాలనను సుస్థిరత నిమిత్తం - దేశం నుండి ఎక్కువ ధనాన్ని సంపాదించడానికి భూమిశిస్తు వసూలు విధానంలో అనేకమార్పులు చేశారు. వాటిలో శాశ్వత భూమి శిస్తు విధానం, మహల్వారి విధానం, రైత్వారీ విధానం ముఖ్యమైనవి.




Zamindari System
(Permanent Settlement)

www.clearias.com

## శాశ్వత భూమి శిస్తు విధానం

విధానం బెంగాల్‌లో
ప్రవేశపెట్టబడింది.
జమిందార్లకు ఆస్తి హక్కు
లభించింది. కార్న్‌వాలిస్
వేలం పద్ధతిని రద్దు చేసి
జమిందారు ప్రభుత్వానికి
చెల్లించిన మొత్తాన్ని శాశ్వత
పరిచాడు. జమిందారి
విధానం రైతుకు – ప్రభుత్వానికి
మధ్య అడ్డుగోడగా నిలిచింది.
దీనివల్ల పన్ను భారం పడింది.



# మహాల్వారీ పద్ధతి:


# Different Land Revenue Systems of British by Regions

ఒక గ్రామంలోని భూమి అంతా
గ్రామస్తులందరికీ చెందిన ఆస్తిగా పరి
మొత్తం భూమి మీద

ప్రభుత్వం శిస్తు విధించేది. శిస్తు చెల్లిం
బాధ్యతను గ్రామస్తులు ఉమ్మడిగా
స్వీకరించేవారు. దీనిని ఉత్తర

భారత్‌లో అలహాబాద్, ఢిల్లీ, ఆగ్రా, గం
యమునా, మైదానాలలో వాయువ్య
సరిహద్దు రాష్ట్రంలో

ప్రవేశపెట్టారు.మహాల్వారీ విధాన
పితామహుడిగా 'మెకెన్సీ - బర్డ్'



# రైత్వారీ పద్ధతి :

భారత్‌లో అత్యంత ప్రాముఖ్యత వహించినది రైత్వారీ పద్ధతి. మద్రాసు, బొంబాయి, అస్సాం, బీహార్‌లలో అమలు జరపబడింది. మద్రాసు రాష్ట్రంలో బరామహల్ జిల్లాలో 1792లో రైత్వారీ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టారు.

మద్రాసు గవర్నర్ సర్-థామస్ మన్రో మద్రాసు రాష్ట్రమంతటా ప్రవేశపెట్టాడు. ఈ విధానంలో పొలాన్ని సాగు చేసే రైతు దాని ఆస్తిదారుడిగా ఉంటాడు.



## కరువు- కాటకాలు క్షామాలు:

ఈస్టు ఇండియా కంపెనీ పాలనలో ఎన్నో క్షామాలు - కరువు కాటకాలు వచ్చాయి. ఉదా: 1805, 1811, 1823, 1832, 1839 సంవత్సరంలో కరువు వచ్చి జననష్టం, పశునష్టం సంభవించింది. ఈ కరువు నివారణకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదు.

# సాంఘిక దురాచారాలు

ఈస్టు ఇండియా కంపెనీ కాలం నాటికి భారతదేశ సమాజంలోనే అనేక సాంఘిక దురాచారాలు




గలవు. సతీ సహగమనం, బాల్య వివాహాలు, వర్ణ విభేదాలు, భ్రూణ హత్య, ఆడ శిశువులను చంపడం, ప్రథమ సంతానాన్ని గంగానది పాలు చేయడం మొదలైనవి నాటి సాంఘిక దురాచారాలు.



“రాజా రామ్మోహన్‌రాయ్” సహకారంతో గవర్నర్ జనరల్ విలియం బెంటింగ్ 1829 సతీ సహ గమనాన్ని నిషేధించడం జరిగింది. పసి పిల్లలను ఎక్కువగా కథియవార్‌లో ఎక్కువగా ఉండేవి. “సర్‌జాన్‌షోర్ - విలియం బెంటింగ్” ప్రభువులు “శిషు హత్యలను” నివారించడం జరిగింది.

వితంతు పునర్వివాహాలు కూడా కంపెనీ కాలం నాటికి చట్టబద్ధం చేయబడినాయి. “ఈశ్వరచంద్ర విద్యాసాగర్” కందుకూరి విరేశలింగం పంతులు కృషి వల్ల వితంతు పునర్వివాహ చట్టాలు వచ్చాయి. 1856 లో గవర్నర్ జనరల్ డల్హౌసి, వితంతు పునర్వివాహ చట్టం చేశాడు.

ఈస్టు ఇండియా పాలనాకాలంలో సాంస్కృతిక రంగంలో అనేక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా "డేవిడ్ హేర్' వంటి విద్యావంతులు, విలియం కేరి, మెకాలే వంటి అనుభవజ్ఞులైన ఉద్యోగులు రాజకీయ, మత, సాంస్కృతిక దృక్పథము మారుటకు కారకులు.

1883లో విలియం జోన్స్ కలకత్తా బెంగాల్ - ఏషియాటిక్ సొసైటీని ఏర్పాటు చేసి కాళిదాసు "అభిజ్ఞాన శాకుంతలాన్ని" ఆంగ్లంలోకి తర్జుమా చేసిరి. ఛార్లెస్ విలియమ్స్ భగవద్గీతను ఆంగ్లంలోకి అనువదించాడు.

1835 విలియం బెంటిక్ కాలంలో ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్యా విధానం భారతీయుల సాంస్కృతిక రంగంపైన గణనీయమైన ప్రభావాన్ని కనబరిచింది. పాశ్చాత్య విద్యను అభ్యసించిన భారతీయులు ఆంగ్ల నిరంకకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు.

## ముగింపు :

పై విధంగా బ్రిటీష్ ఈస్టు ఇండియా కంపెనీ కాలంలో ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాల్లో గణనీయమైన మార్పులు జరిగి రాబోయే కాలంలో ఒక జాతీయోద్యమానికి కారణమయ్యాయి.